ఎస్ఇబి అదనపు ఎస్‌పి బాధ్యతల స్వీకరణ

ప్రజాశక్తి - కాకినాడ

జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో అదనపు ఎస్‌పిగా సోమవారం కె.శ్రీలక్ష్మి బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటివరకు ఆమె చిత్తూరు జిల్లా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో(ఎస్ఇబి) అదనపు ఎస్‌పిగా పనిచేస్తూ సాధారణ బదిలీలో భాగంగా కాకినాడ ఎస్ఇబి అదనపు ఎస్‌పిగా బదిలీపై వచ్చారు. బాధ్యతలు స్వీకరించిన అనంతరం కె.శ్రీలక్ష్మి సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ కృతికా శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు.

కలెక్టర్‌ను కలిసిన అదనపు ఎస్‌పి

బియ్యం అక్రమ రవాణా

- రెచ్చిపోతున్న రేషన్ మాఫియా
- పక్కదారి పట్టిస్తున్న కేటుగాళ్ళు
- కాకినాడ పోర్ట్ ద్వారా తరలింపు..?

ప్రజాశక్తి - కాకినాడ ప్రతినిధి

గత నెల 8న కాజులూరు మండలం ఆర్యావటంలో ఒక ఇంటిలో అక్రమంగా నిల్వ ఉంచిన 40 సంచుల్లో రూ.82 వేలు విలువైన సుమారు 1807 కేజీలు, జగ్గంపేట మండలం రాజపూడిలో రెండు ఇళ్లల్లో రూ.87 వేలు విలువైన 25 సంచుల్లో 920 కేజీల పిడిఎస్ బియ్యాన్ని రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు స్వాధీనం చేసుకున్నారు. సంబంధిత వ్యక్తులపై 6-ఏ క్రింద కేసు నమోదు చేశారు.

ఇలా ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లావ్యాప్తంగా అనేక చోట్ల రేషన్ బియ్యం పట్టుబడుతున్నా సంబంధిత మాఫియా ఆగడాలు ఆగడం లేదు. పేదలకు అందాల్సిన బియ్యాన్ని పక్కదారి పట్టిస్తూ కాకినాడ పోర్ట్ ద్వారా విదేశాలకు అక్రమంగా తరలిస్తున్నారు. రూ.కోట్లు సంపాదనే లక్ష్యంగా కొందరు అధికారుల పరోక్ష సహకారంతో మాఫియా పెద్దలు వివిధ జిల్లాల్లో కొనుగోలు చేసిన బియ్యాన్ని ఇక్కడ నుంచే ఎగుమతి చేస్తున్నారన్న ఆరోపణలు గట్టిగా వినిపిస్తున్నాయి. కొందరు మధ్యవర్తుల ద్వారా కొనుగోలు చేయించి కొన్ని అనుకూల ప్రాంతాల్లో నిల్వ ఉంచి ప్రతినెలా టన్నుల కొద్దీ బియ్యాన్ని అక్రమంగా రవాణా చేస్తున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. గత కొంతకాలంగా రూ.కోట్లు విలువచేసే టన్నుల కొద్దీ బియ్యాన్ని అక్రమంగా తరలించుకుపోతున్నా సంబంధిత అధికారులు తమకు సంబంధం లేదన్నట్లుగానే వ్యవహరిస్తున్నారన్న విమర్శలు లేకపోలేదు.

పేదలను మభ్యపెట్టి

ప్రతి నెలా ఒకటో తేదీ నుంచి 8 వరకు ఎండియు వాహనాల ద్వారా రేషన్ సరుకులను పంపిణీ చేస్తున్నారు. ప్రధానంగా కిలో బియ్యం రూపాయికే పంపిణీ చేస్తుండగా కొందరు ప్రయివేటు వ్యక్తులు పేదలను మభ్యపెట్టి వాటిని తరలించకపోతున్నారు. కిలో బియ్యం రూ.15 నుంచి 20 ఇస్తామని మభ్యపెడున్నారు. విడివిడిగా కొనుగోలు చేసి గుట్టు చప్పుడు కాకుండా అక్రమంగా నిల్వ చేసి ఒకేసారి బస్తాలుగా మార్చి బడా మాఫియా పెద్దలకు విక్రయిస్తున్నారు. ఇలా పేదల నుంచి సేకరించిన బియ్యాన్ని కొన్ని రైస్ మిల్లుల్లో రీసైక్లింగ్ చేసి కాకినాడ పోర్టు ద్వారా తరలిస్తున్నట్లు సమాచారం.

కేసులు నమోదు చేస్తున్న ఆగని దందా

రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు ఎప్పటికప్పుడు కేసులు నమోదు చేసి అక్రమ నిల్వలను, పిడిఎఫ్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుంటున్నారు. అయినా రేషన్ మాఫియా ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోతుంది. ఈనెల 8న జగ్గంపేటలో రూ.11.47 లక్షల విలువైన 5,450 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని తరలిస్తున్న రెండు వాహనాలను సీజ్ చేశారు. ఈనెల 9న డా బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం మార్కెట్ వీధిలో రూ.54 వేలు విలువైన 1200 కేజీల పిడిఎస్ బియ్యాన్ని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. గతనెల 5న ఏలేశ్వరంలో రూ.94 వేలు విలువైన సుమారు 2 వేలు కిలోలు, గతేడాది డిసెంబర్ 11న యు.కొత్తపల్లి మండలం వాకతిప్పలో రూ.80 వేలు విలువైన సుమారు వెయ్యి కిలోల పిడిఎస్ బియ్యాన్ని స్వాధీనం చేసుకున్నారు. గతేడాది నవంబర్ 10న కిర్లంపూడి మండలం గోనేడలో కొనుగోలు చేసి ఒక వ్యానులో అక్రమంగా తరలిస్తున్న సుమారు రూ.4.70 లక్షల విలువైన 3140 కేజీల పిడిఎస్ బియ్యాన్ని జగ్గంపేటలో ఎన్‌ఫోర్స్‌మెంట్ అధికారులు పట్టుకున్నారు. ఇదే నెల 6న కాకినాడ సంజయ్ కాలనీలో అక్రమంగా నిల్వ ఉంచిన రూ.3.61 లక్షల విలువైన 2670 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని తరలిస్తున్న వాహనాన్ని సీజ్ చేశారు.

ఇటీవల అధికారులు స్వాధీనం చేసుకున్న రేషన్ బియ్యం

ఉమ్మడి జిల్లాల్లో గతేడాది జనవరి 1 నుంచి డిసెంబర్ 31 వరకూ 73 కేసుల్లో ఎన్ ఫోర్స్ మెంట్ అధికారులు నమోదు చేసిన కేసులు

జిల్లా	స్వాధీనం చేసుకున్న బియ్యం (క్వింటాళ్లలో)	విలువ (రూ.లలో)
తూర్పు	1381.61	1,12,06,087
కాకినాడ	781.99	61,61,481
కోనసీమ	579.41	74,44,560
మొత్తం	2744.51	3,28,12,136

అక్రమ నిల్వలపై ఉక్కుపాదం

రేంషన్ బియ్యం అక్రమ నిల్వలు, అక్రమ రవాణాపై నిరంతరం నిఘా కొనసాగుతుంది. ఎవరైనా పిడిఎస్(చౌక బియ్యం) కొనడం, అమ్మడం చేస్తే సదరు వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటాం. పందిన ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు తనిఖీలు చేసి అక్రమ నిల్వలను స్వాధీనం చేసుకుని, వాహనాలను సీజ్ చేస్తున్నాం.

కెఎస్ఎస్ వి. సుబ్బారెడ్డి,
రీజనల్ విజిలెన్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫీసర్

ఇళ్ల స్థలాల పట్టాలను చూపుతున్న లబ్ధిదారులు

స్థలాలు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్లు ఎలా..?

-అధికారులను నిలదీసిన లబ్ధిదారులు

ప్రజాశక్తి - సామర్లకోట

తమకు స్థలాలు ఇవ్వకుండా రిజిస్ట్రేషన్ ఏవిధంగా చేస్తున్నారని లబ్ధిదారులు అధికారులను నిలదీశారు. మండలంలోని వెంకట కృష్ణ రాయపురం గ్రామంలో అందరికీ ఇళ్ళు పథకంలో చేపడుతున్న పట్టాలకు రిజిస్ట్రేషన్ కార్యక్రమాన్ని సోమవారం లబ్ధిదారులు అడ్డుకున్నారు. తమకు స్థలాలు అప్పగించకుండా ఎలా రిజిస్ట్రేషన్ చేస్తారని పట్టాలను చూపిస్తూ అధికారులను నిలదీశారు. తమ ప్రాంతంలో ఇళ్ల స్థలాల కోసం కొనుగోలు చేసిన భూమి వద్దని లబ్ధిదారులు అధికారులకు స్పష్టం చేశారు. ఈ వివాదం నేటికీ కొనసాగుతూనే ఉంది. ఈ నేపథ్యంలో ప్రభుత్వం పట్టాలకు రిజిస్ట్రేషన్ ప్రక్రియను ప్రారంభించింది. దీంతో లబ్ధిదారులు ఈ ప్రక్రియను సోమవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా పలువురు లబ్ధిదారులు మాట్లాడుతూ గ్రామంలో సుమారు 350 ఇంటి స్థలాలకు పట్టాలు ఇచ్చారని తెలిపారు. అయితే తమకు ఇప్పటి వరకూ స్థలాలు అప్పగించలేదన్నారు. ఈ పట్టాలు రిజిస్ట్రేషన్ కొరకు సచివాలయానికి సచివాలయం సిబ్బంది రమ్మని చెబితే వచ్చామన్నారు. అయితే రిజిస్ట్రేషన్ చేసేముందు మాకు స్థలాలు చూపించి చేయాలని వారు అధికారులకు స్పష్టం చేశారు. అప్పటి వర కూ రిజిస్ట్రేషన్‌లు ఆపాలని వారు డిమాండ్ చేశా రు. దీనిపై విఆర్ఒ మాట్లాడుతూ లబ్ధిదారులు లేవనెత్తిన అంశాన్ని తహశీల్దార్ దృష్టికి తీసు కెళ్లినట్లు తెలిపారు.

అర్జీలను నిర్ణీత గడువులోగా పరిష్కరించాలి

ప్రజాశక్తి - కాకినాడ

స్పందన కార్యక్రమంలో అందిన దరఖాస్తులపై ప్రత్యేక దృష్టి పెట్టి నిర్ణీత గడువులోగా పరిష్కారించాలని కలెక్టర్ డాక్టర్ కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో సోమవారం నిర్వహించిన స్పందనలో జిల్లా నలుమూలల నుంచి వచ్చిన అర్జీదారుల నుంచి కలెక్టర్ వినతిపత్రాలను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ స్పందనకు 403 అర్జీలు వచ్చాయని, వాటిని సత్వరం పరిష్కారించాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం అని అన్నారు. స్పందన కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. రీ ఓపెన్ అయ్యే అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి శాస్వత పరిష్కారానికి కృషి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్జీలను సత్వరం పరిష్కారించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో జెసి ప్రవీణ్ ఆదిత్య, జడ్‌పి సిఇఒ ఎం.శ్రీరామచంద్రమూర్తి, డిఆర్‌డిఎ పిడి కె.శ్రీరమణి, సిపిఒ పి.త్రినాథ్, వివిధ విభాగాల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

అర్జీదారుతో మాట్లాడుతున్న కలెక్టర్ కృతికా శుక్లా



కేక్‌ను కట్ చేస్తున్న ఎంఎల్ఎ దంపతులు

సింహాచలం సేవలు అభినందనీయం

ప్రజాశక్తి - పెదపూడి

వైసిపి నాయకుడు పప్పు సింహాచలం పేదలకు చేస్తున్న సేవలు అభినందనీయమని ఎంఎల్ఎ డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి అన్నారు. వైసిపి చేనేత విభాగం రాష్ట్ర కార్యదర్శి పప్పు సింహాచలం జన్మదిన వేడుకలు సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఎంఎల్ఎ దంపతులతోపాటు, రాజమహేంద్రవరం పార్లమెంటు నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ డాక్టర్ గూడూరి శ్రీనివాస్ దంపతులు ఈ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా 300 మంది పేదలకు, వృద్ధులకు దుప్పట్లు, చీరలు పంపిణీ చేశారు. భారీ ఎత్తున అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ సింహాచలం వైసిపిని బలోపేతం చేసేందుకు ఎంతగానో కష్టపడ్డారని, అలాగే ప్రజలకు ఆయన చేసిన సేవలు అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కేత తులసి, జడ్‌పిటిసి సభ్యురాలు వేపకాయల వెంకటలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు ఎస్.దుర్గాప్రసాద్, సొసైటీ చైర్మన్ మార్ని కామరాజుచౌదరి, పప్పు కల్పనా అంజలి, పప్పు జోగారావు, సర్పంచుల సమాఖ్య అధ్యక్షుడు కోసూరు వాసు, కాకర సాయిబాబు, టిప్పాని వెంకటరమణ, మార్ని వెంకట్రావు, గుత్తుల వెంకటరమణ, వుండ్రు సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలపై గళమెత్తిన కౌన్సిలర్లు

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణ పరిధిలోని సమస్యలను వేగవంతంగా పరిష్కరించాలని పలువురు కౌన్సిలర్లు అధికారులపై గళమెత్తారు. మున్సిపల్ చైర్‌పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన జరిగిన కౌన్సిల్ అత్యవసర సమావేశంలో త్సలికి సత్య భాస్కరరావు మాట్లాడుతూ 14 వార్డుల పరిధికి సంబంధించిన స్మశాన వాటిక కాటికాపరికి గత ఏడాది ఏప్రిల్ నుంచి జీతం ఇవ్వటం లేదని అధికారులను నిలదీశారు. విజ్జపు రాజశేఖర్ మాట్లాడుతూ అభివృద్ధి పనులు టెండర్‌లో తక్కువకు కోట్ చేసిన కాంట్రాక్టర్‌తో పనులు నాణ్యతగా పూర్తి చేసేలా ఇంజనీరింగ్ అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఆరేళ్ల వీరరాఘవ మాట్లాడుతూ ఏలేరు కాలువ వద్ద చెత్త, వ్యర్థాలు విపరీతంగా పెరిగిపోయి దుర్వాసన వస్తుందని, ఎప్పటికప్పుడు మున్సిపల్ అధికారులు వీటిని తొలగించే చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ముప్పన శ్యామలాంబ మాట్లాడుతూ బంగారమ్మ గుడి వీధిలోని అర్బన్ హెల్త్ సెంటర్ ఎన్నికల ముందే ప్రారంభించేలా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. ఆర్‌బి పట్నం రోడ్డు లోని స్మశాన వాటిక పరిసరాలు అస్తవ్యస్తంగా ఉన్నాయని, ఆక్రమణలు జరుగుతున్నాయని, అధికారులు ఈ ప్రాంతాన్ని పరిశీలించి ఆక్రమణలు తొలగించి స్మశాన వాటిక పరిసరాలు పరిశుభ్రం చేయించాలని విజ్ఞప్తి చేశారు. వైస్ చైర్మన్ నెక్కంటి సాయిప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వ స్థలాలను గుర్తించి వాటి రక్షణ ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. పప్పల దుర్గారావు మాట్లాడుతూ ఆర్‌బి పట్నం రోడ్డు నుంచి కొత్తపేట వరకు ఉన్న పెద్ద డ్రయిన్‌లో పరిశుభ్రత పనులు చేపట్టాలని కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ కమిషనర్ కెవి.పద్మావతి, కనకాల మహాలక్ష్మి, డిఇ ఆదినారాయణరావు, మేనేజర్ జ్యోతి రాణి, సానిటరీ ఇన్‌స్పెక్టర్ దావీదు రాజు, మున్సిపల్ కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు పాల్గొన్నారు.

సమస్యలపై అధికారులను నిలదీస్తున్న కౌన్సిలర్లు

ర్యాలీ నిర్వహిస్తున్న జిజిహెచ్ శానిటేషన్ వర్కర్లు

కొనసాగుతున్న శానిటేషన్ వర్కర్స్ ఆందోళన

ప్రజాశక్తి - కాకినాడ

తమ సమస లు పరిష్కరించాలని కోరుతూ కాకినాడ ప్రభు త్వ సామాన్య ఆసుపత్రి కాంట్రాక్ట్ శానిటేషన్ వర్కర్స్(సిఐటియు) ఆందోళన సోమవారం కొనసాగింది. ఈ సంద ర్భంగా మాతాశిశు విభా గం నుంచి ఒపి విభాగం వరకూ ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా యూనియన్ సహాయ కార్యదర్శి వివిఎన్ కుమార్, కార్మికురాలు దేవి మాట్లాడుతూ కాంట్రాక్టు సంస్థ తమతో చర్చలు ప్రారంభించడం పట్ల సంతోషం వ్యక్తం చేశారు. తమ న్యాయమైన డిమాండ్స్ పరిష్కారం చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ప్రస్తుత జీతాలతో ఇల్లు గడవడమే కష్టంగా ఉందన్నారు. అధికారులు, కాంట్రాక్ట్ సంస్థ మాకు న్యాయం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు, యూనియన్ నాయకులు సిహెచ్.విజయ్ కుమార్, ఆర్.రమేష్, చంద్రకళ, కుమారి, అరుణ, కష్ణవేణి, తదితరులు పాల్గొన్నారు. శానిటేషన్ వర్కర్స్ ఆందోళనకు మెడికల్ రిప్స్ యూనియన్ నగర ఉపాధ్యక్షులు దీక్షితులు మద్దతు తెలిపారు.

గ్రామీణ బంద్‌ను జయప్రదం చేయండి

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రవాణా రంగ కార్మికుల పాలిట శాపంగా మారిన భారత న్యాయ సంహిత 2023 చట్టం రద్దు కోరుతూ ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త బంద్‌ను విజయవంతం చేయాలని సిఐటియు అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి పిలుపు నిచ్చారు. మండల సిఐటియు కార్యదర్శి రొంగల ఈశ్వరరావు అధ్యక్షతన సోమవారం ప్రత్తిపాడులో కార్మికుల సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతన చట్టం వలన రోడ్డు ప్రమాదం సంభవిస్తే రూ.10 లక్షల జరిమానా, 10 సంవత్సరాలు జైలు శిక్ష విధించేలా తీసుకొచ్చిన చట్టం కార్మిక వ్యతిరేకమైనదని అన్నారు. ఏ డ్రైవరు కావాలని ప్రమాదం చేయడని, అనుకోకుండా జరిగే ప్రమాదాలకు ఇంతటి శిక్షలు వేసేలా చట్టం చేయడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని ఎటువంటి చర్చ లేకుండా కేవలం నాలుగు రోజుల్లో అమల్లోకి తీసుకొచ్చిందని అన్నారు. ఇది పూర్తిగా కార్మిక వ్యతిరేక చట్టమని ధ్వజమెత్తారు. ఈ చట్టం రద్దు కోరుతూ 16న జరిగే బంద్‌లో కార్మికులు, కర్షకులు, మేధావులు, అన్ని వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నెట్ల శ్రీను, బూసాల శ్రీనుబాబు, ఎం.బాబ్జి, కె.సత్తిబాబు, జి.మురళి, సత్య నారా యణ, వసంతకుమార్, ఎ.లక్ష్మి, సిహెచ్ .హేమలత, కె.సత్య, టి.జీవా పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు దువ్వా శేషబాబ్జి

రామచంద్రపురంలో 'ప్రతి ఇంటికీ.. మీ నవీన్'

ప్రజాశక్తి - కిర్లంపూడి

మండలంలోని రామచంద్రపురం గ్రామంలో ప్రతి ఇంటికి మీ నవీన్ ప్రచార కార్యక్రమాన్ని సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఇంటింటికి వెళ్లిన ఆయన ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలకు వివరించారు. టిడిపి మినీ మేనిఫెస్టోలోని అంశాలను ప్రజలకు వివరించి వచ్చే ఎన్నికల్లో జగ్గంపేట నియోజకవర్గంలో టిడిపి అభ్యర్థి జ్యోతుల నెహ్రూను గెలిపించడం ద్వారా రాష్ట్ర ముఖ్యమంత్రిగా చంద్రబాబును చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

మహిళతో మాట్లాడుతున్న జ్యోతుల నవీన్

కార్టూ'నిజం'



'సారు' చిత్ర.. విచిత్రాల ముందు తమరు చేసే విచిత్రాలేం ఆనడం లేదయ్యా..

డ్రయినేజీ నిర్మాణం పనులను పూర్తి చేయాలి

మున్సిపల్ అధికారిణికి వినతిపత్రం ఇస్తున్న సిపిఎం నాయకులు

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని అగ్రహారం రాపర్తి వెళ్లే మార్గంలో అసంపూర్తిగా నిలిచిపోయిన డ్రయినేజీ పనులను పూర్తి చేయాలని సిపిఎం నాయకులు మున్సిపల్ అధికారులను కోరారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మున్సిపల్ అధికారులకు సోమవారం వినతిపత్రాన్ని అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లా డుతూ రాపర్తి వెళ్ళే మార్గంలో డ్రయినేజీ సౌకర్యం లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని అన్నారు. డ్రయినేజీ నిర్మించాలని గతంలో పలు దఫాలుగా ప్రజల ఇబ్బందులను అధికారుల దృష్టికి తీసుకెళ్లామని, దీంతో డ్రయినేజీ నిర్మాణాన్ని అధికారులు చేపట్టారని తెలిపారు. అయితే ఆ పనులను అసంపూర్తిగా వదిలివేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఆ ప్రాంతంలో వీధిలైట్లు లేకపోవడంతో రాత్రి సమయాల్లో మరింతగా ఇబ్బంది పడుతున్నారని, కావున తక్షణమే డ్రయినేజీ పనులను పూర్తి చేయడంతోపాటు, వీధి లైట్లను ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కె.చిన్న, కోనేటి రాజు, కె.నాగేశ్వరరావు, మణి, అరుణ్ కుమారి, సుజాత, దుర్గ, నాగలక్ష్మి, గౌరీ, నాగమ్మ, జయలక్ష్మి పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో విద్యార్థుల ప్రతిభ

మెడల్స్ సాధించిన విద్యార్థులతో కరస్పాండెంట్ కిషోర్

ప్రజాశక్తి - కాజులూరు

కరాటే పోటీల్లో తమ పాఠశాల విద్యార్థులు అత్యుత్తమ ప్రతిభను కనబరిచారని కాజులూరు వినాయక హైస్కూల్ కరస్పాండెంట్ తిరగాటి కిషోర్ తెలిపారు. సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురంలో జరిగిన ఎపి స్టేట్ ఇన్విటేషనల్ కరాటే ఛాంపియన్‌షిప్ పోటీల్లో తమ విద్యా సంస్థకు చెందిన పోలిశెట్టి సంతోష్, కొండమూరు దామిని, పెంకె స్నేహాంజలి పాల్గొని గోల్డ్ మెడల్ సాధించారని, అలాగే చెక్కల భాగ్యశ్రీ, వెలుగుబంట్ల మహాలక్ష్మి, బొల్లం సాయివంశీ, గండి అక్షిత్, పుణ్యమంతుల నిఖిల్, మడాసి సుహాస్, మడాసి భార్గవ్ సిల్వర్ మెడల్స్ సాధించారని తెలిపారు. విద్యార్థులతోపాటు, కరాటే శిక్షకులు శేఖర్‌లను ఉపాధ్యాయ బృందం అభినందనలు తెలిపారు.

చిట్టిబాబు కుటుంబానికి పరామర్శ

చిట్టిబాబు కుటుంబ సభ్యులతో ఎంఎల్ఎ

ప్రజాశక్తి - సామర్లకోట

ఇటీవల గుండె పోటుతో మృతి చెందిన మాజీ కౌన్సిలర్, సామర్లకోట మున్సిపాలిటీలో ప్రజారోగ్య విభాగం డేటా ఎంట్రీ ఆపరేటర్ పొడుగు చిట్టిబాబు కుటుంబాన్ని సోమవారం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప పరామర్శించారు. చిట్టిబాబు మృతికి ఆయన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు అడబాల కుమారస్వామి, కంటే జగదీష్‌మోహన్, బడుగు శ్రీకాంత్, తాతపూడి అరుణ్ వంశీ, గొల్లపల్లి కామరాజు, సలాది వెంకటేశ్వరరావు, ఎండి సైపుల్ల పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ అర్బన్ నియోజకవర్గ ఇఆర్ఒ, నగర పాలక సంస్థ కమిషనర్ జె. వెంకటరావు సోమవారం పలు పోలింగ్ స్టేషన్లను సందర్శించారు. గాంధీనగర్, ప్రతాప్‌నగర్, శ్రీరామ్‌నగర్, గుడారి గుంట, శంతనపురి కాలనీ ప్రాంతాల్లోని పోలింగ్ బూత్‌లలో కనీస మౌలిక వసతులపై ఆయన ఆరా తీశారు. మౌలిక సదుపాయాల కొరత ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకురావాలని ఆదేశించారు.

పోలింగ్ స్టేషన్‌ను పరిశీలిస్తున్న ఇఆర్ఒ

నేరాలు ఘోరాలు

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు

ప్రజాశక్తి - చాగల్లు

మహిళ అదృశ్యంపై ఫిర్యాదు అందిందని ఎస్ఐ పి.నాగరాజు తెలిపారు. చాగల్లుకు చెందిన మాస మేరీ(30), కుమారుడు నవనీత్‌కుమార్ ఆదివారం నుంచి కనిపించట్లేదని మేరీ భర్త మాస వెంకటేశ్వర్లు సోమవారం ఫిర్యాదు చేశారని ఎస్ఐ తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేశామన్నారు.

రైల్వేట్రాక్‌పై గుర్తు తెలీని మృతదేహం

ప్రజాశక్తి - సామర్లకోట

మండలంలోని గూడపర్తి రైల్వే స్టేషన్ సమీపంలో గుర్తు తెలియని వ్యక్తి మృత దేహాన్ని రైల్వే పోలీసులు సోమవారం గుర్తించారు. ట్రాక్ మాన్ బి.గంగాధర్ ఇచ్చిన సమాచారంతో రైల్వే ఎస్ఎస్‌పి అనంతలక్ష్మి రైల్వే పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీంతో ఎస్ఐ బి.లోవరాజు సంఘటనా ప్రాంతానికి చేరుకున్నారు. మృతుడు నలుపు రంగు షార్టు ధరించి ఉన్నాడని, సుమారు 40 సంవత్సరాల వయస్సు ఉంటుందని తెలిపారు మృతుని బంధువులు ఉంటే సామర్లకోట రైల్వే పోలీసులను సంప్రదించాలని ఆయన తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

వేధింపులకు కుటుంబం ఆత్మహత్యాయత్నం

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న బాధితులు

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలో ఓ వడ్డీ వ్యాపారి వేధింపులకు తల్లి కొడుకులు పురుగులు మందు తాగి ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. వివరాల్లోకి వెళితే.. స్థానిక కొత్తపేట అగ్రహారంకు చెందిన డేగల సునీత కుమారులు డేగల శ్రీరాజ్, శ్రీ తేజ్‌లు తమ స్వగృహంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడ్డారు. స్థానికులు గమనించి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వైద్యులు చికిత్సను అందించారు. ఈ సందర్భంగా పెద్ద కుమారుడు శ్రీ రాజ్ ఆత్మహత్యాయత్నానికి ముందు సెల్ఫీ వీడియో తీసుకుంటూ..తమ తండ్రి డేగల శ్రీనివాస రావుకు కొత్తపేట అగ్రహారంకు చెందిన మల్లాడి పోసిరావు అనే వ్యక్తి వద్ద రూ.15 వేలు తీసుకున్నారని, ఆవిధంగా దానికి అతనికి వడ్డీ కలిపి రూ.25వేలు కట్టారని కానీ మూడు లక్షల రూపాయల కట్టాలని లాయర్ నోటీసు ఇచ్చినట్లు తెలిపారు. తమ బ్యాంక్ అకౌంట్ కూడా బ్లాక్ చేయించాడన్నారు. ఆ వడ్డీ వ్యాపారి వల్లే తన తండ్రి చనిపోయాడని పేర్కొన్నారు. వడ్డీ వ్యాపారి పోసిరావును అరెస్ట్ చేయాలని బాధిత కుటుంబాలు స్థానిక పోలీస్ స్టేషన్ వద్ద ధర్నా చేశారు. పోలీసులు మాట ఇవ్వడంతో ధర్నా విరమించారు. ఎన్ ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మల్లాడి శామ్యూల్, డిఎంకె నేత అరదాడి పోసియ్య తదితరులు చికిత్స పొందుతున్నవారిని పరామర్శించారు.

విద్యార్థులతో దాత రాజేష్

విద్యార్థులకు బిస్కెట్స్ పంపిణీ

ప్రజాశక్తి - పెద్దాపురం

మిషన్ అన్నపూర్ణ సహాయ నిధి వ్యవస్థాపకుడు దేవత రాజేష్ కుమార్ ఆధ్వర్యంలో సోమవారం స్థానిక రాజీవ్ కాలనీలోని మున్సిపల్ అప్పర్ ప్రైమరీ పాఠశాల విద్యారుథలకు బిస్కెట్లు పంపిణీ చేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు ఏదో రూపంలో ఉపయోగపడాలనేదే తన లక్ష్యమని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం రమాదేవి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆయా పోస్టులకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - కాజులూరు

అంగన్‌వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు సిడిపిఓ మాధవి తెలిపారు. స్థానిక విలేకరులతో సోమవారం ఆమె మాట్లాడారు. మండలంలోని పెనుమల్ల ఎస్‌సి ఏరియాలో ఎస్‌టి మహిళకు, కాజులూరు శ్రీరామ్ నగర్ కాలనీ సెంటర్‌లో ఒసి మహిళను నియమించేందుకు అర్హుల నుంచి దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్లు చెప్పారు. అర్హులైన వివాహిత మహిళలు ఈ నెల 22వ తేదీలోగా దరఖాస్తులను ఐసిడిఎస్ కార్యాలయంలో అందచేసి, రశీదు తీసుకోవాలని సూచించారు.

ఘనంగా ఓం ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం

ప్రజాశక్తి - రౌతులపూడి

రౌతులపూడిలో హోం ఫౌండేషన్ 6వ వార్షికోత్సవం సోమవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక పెట్రోల్ బంక్ ఆవరణలో పలు క్రీడా పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాకినాడ జిజిహెచ్ ఆర్థోపెడిక్ ప్రొఫెసర్ డాక్టర్ విఠల్ పాల్గొని కేక్ కట్ చేసి ఫౌండేషన్ ప్రతి నిధులకు అభినందనలు తెలిపారు. వైద్య సేవలు నిమి త్తం ఎవరైనా కాకినాడ వస్తే మెరుగైన వైద్యశాల అంద జేసేందుకు తనవంతు కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. ఓం ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవా కార్యక్రమాలను ఆయన అభినం దించారు. క్రీడల్లో విజేతలకు బహుమతులు అందిం చారు. ఈ కార్యక్రమంలో రెడ్డి బుల్లి అబ్బాయి, సినీ హీరో ఆర్ కార్తికేయ, సంస్థ ప్రతినిధులు ఎస్.శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులకు కంటి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక లూథరన్ హైస్కూల్లో సోమవారం సంక్రాంతి ఫౌండేషన్ సంస్థ సౌజన్యంతో కిరణ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ పరీక్షల్లో భాగంగా కళ్ళజోళ్ళు అవసర మైన వారిని గుర్తించి కళ్ళజోళ్ళు పంపిణీ చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పిఆర్ఓ సునీల్ కార్నిక్, టెక్నీషియన్ స్వరూప్, ఉమామహేశ్వర్, స్కూల్ కరెస్పాండెంట్ జి. నళిని, హెచ్ఎం ఎస్.ఫిలిప్ రాజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యానాం వార్తలు

అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ భూమి పూజ

ప్రజాశక్తి - యానాం

నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సోమవారం శ్రీకారం చుట్టారు. ప్రజా పనుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన భూమి పూజ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. స్థానిక సావిత్రి నగర్ న్యూ కాలనీలో సుమారు రూ.30.72 లక్షలతో మంచినీటి పైపులైన్‌కు, రూ.39.52 లక్షలతో ప్రభుత్వ మినీ సివిల్ స్టేషన్లో మరమ్మతులు, రూ.27.75 లక్షలతో బెజవాడ గార్డెన్‌లో సిసి రోడ్, రూ.23.47 లక్షలతో సిసి రోడ్ నిర్మాణ పనులు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, పిడబ్ల్యుడి ఎఇ కాళ్ల నాగరాజు, భాస్కర్, కాంట్రాక్టర్స్, ఆయా గ్రామాల ప్రజలు, నాయకులు పాల్గొన్నారు.

14న విద్యుత్ సరఫరాకు అంతరాయం

ప్రజాశక్తి - యానాం

అదనపు హై టెన్షన్ వైర్లు మరమ్మతుల కారణంగా బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4గంటల వరకూ విద్యుత్ సరఫరాను నిలిపివేస్తున్నట్లు ఎఇ లంక కృష్ణారావు సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. యానాం నియోజవర్గంలోని అన్ని ప్రాంతాల్లోనూ విద్యుత్ సరఫరా నిలిచిపోతుందని, కావున వినియోగదారులు సంస్థకు సహకరించాలని కోరారు.

ఘనంగా వీరభద్రుని సంబరం

ప్రజాశక్తి - యానాం

స్థానిక కనకాలపేట గ్రామంలో 47వ వీరభద్ర స్వామి మహోత్సవాలను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని వీరభద్రుని విభూది పళ్ళను నెత్తి మీద పెట్టుకుని ఊరేగింపు నిర్వహించారు. వందల మంది మహిళలు భక్తిశ్రద్ధలతో ఈపూజలో పాల్గొన్నారు. ముందుగా ఉదయం భక్తులందరూ గౌతమి నది స్నానం ఆచరించి జమ్మి పూజ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. సాయంత్రం వీర ముట్టులచే వీరనాట్యం, అనంతరం ఉపవాస దీక్షలో పాల్గొన్న భక్తులు రాత్రి 12 గంటల సమయంలో అగ్నిగుండం తొక్కారు.

రేడియం స్టిక్కర్ల బోర్డులు ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - యానాం

యానాం నుంచి దరియాలతిప్ప వెళ్లే రోడ్డు రోడ్డు మార్గంలో మలుపుల వద్ద రేడియం పెయింటింగ్‌తో కూడిన హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయాలని దరియాలతిప్ప విలేజ్ హెడ్ మేన్స్ ఆర్గనైజేషన్ సభ్యులు కోరారు. ఎస్‌పి రాజశేఖరన్‌ను సోమవారం వారు కలిసి ఈమేరకు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దరియాలతిప్ప రోడ్లో ఎక్కువగా ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఇసుక కాలువ సమీపంలో తాడిచెట్టు ప్రమాదకరంగా ఉందని, బహిరంగ ప్రదేశాల్లో మద్యం సేవించి తాగిన సీసాలను పగలగొడుతున్నారని వివరించారు. స్పీడ్ బ్రేకర్లు వేయాలని, హైస్కూల్ వద్ద కానిస్టేబుల్‌ను బందోబస్తుగా నియమించాలని కరారు.ఈ కార్యక్రమంలో సబ్బతి శ్రీనివాసరావు, కమిడి బాలయోగి, గిడ్ల వెంకన్న పాల్గొన్నారు.

వేణుగోపాల స్వామి ఆలయం వద్ద అన్నదానం

అన్నదానం చేస్తున్న ఆలయ సిబ్బంది, నిర్వాహకులు

ప్రజాశక్తి - సామర్లకోట

ధనుర్మాస ఉత్సవాలు, ముగింపు పూజలు పురస్కరించుకుని సామర్లకోట విఘ్నేశ్వర థియేటర్ ఎదురుగా గల రాధా సమేత వేణుగోపాల స్వామి ఆలయం వద్ద సోమవారం భారీ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. కమిటీ నాయకుల ఆధ్వర్యంలో రాధా సమేత కృష్ణస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉదయం 11 గంటల నుంచి అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించగా సుమారు 5 వేల మంది భక్తులు అన్న దానం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ నాయకులు నమ్మి శ్రీనివాసు తదితరులు పాల్గొన్నారు.

నాణ్యమైన విద్యుత్ సరఫరాయే లక్ష్యం

ప్రజాశక్తి - కాకినాడ

విద్యుత్ సబ్ స్టేషన్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ ద్వారంపూడి

నగర ప్రజలకు ఎటువంటి అంతరాయం లేని విద్యుత్‌ను అందించడమే లక్ష్యమని ఎంఎల్ఎ ద్వారంపూడి చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. స్థానిక పర్లోపేటలో రూ 8.15 కోట్ల వ్యయంతో నూతనంగా నిర్మించిన 33/11 కె.వి విద్యుత్ సబ్ స్టేషన్‌ను ఆయన సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సుమారు 2052 టిడ్కో గృహ సముదాయాలతోపాటు పరిసర ప్రాంత ప్రజలకు ప్రయోజనం కలిగేలా ఈ సబ్ స్టేషన్ నిర్మాణమైందని తెలిపారు. బీచ్ రోడ్‌లో త్వరలోనే అధిక సామర్థ్యం కలిగిన మరో సబ్ స్టేషన్ నిర్మాణం కాబోతోందన్నారు. జగన్నాధపురం ప్రాంతానికి రెండు సబ్ స్టేషన్లు అవసరమని, అవి కూడా పూర్తయితే కాకినాడ నగరంలోని అన్ని ప్రాంతాల ప్రజలకు అవాంతరాలు, లో వోల్టేజీ లేని నాణ్యమైన విద్యుత్ పూర్తి స్థాయిలో అందించగలుగుతామన్నారు. సబ్ స్టేషన్‌ను యుద్ధ ప్రాతిపదికన అతి తక్కువ వ్యవధిలో పూర్తిచేసిన విద్యుత్ శాఖ అధికారులు, సంబంధిత కాంట్రాక్టర్‌ను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌సి కర్రి పద్మశ్రీ, కుడా చైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళా దీప్తి, డిఇ జి.ప్రసాద్, డిఇఇ జివిఎల్ఎన్.శ్రీనివాస్, ఎఇలు పిఎస్‌వి.ప్రసాద్, సునీల్ కుమార్, జి.సత్యనారాయణ, కన్‌స్ట్రక్షన్ డిఇ డేవిడ్, ఎడిఇ ఉషారాణి, రిటైర్డ్ ఎఇ నెక్కంటి ఆదినారాయణ, వైఎస్సార్ సీపీ నాయకులు వాసుపల్లి కష్ణ, ధనలక్ష్మి, కోనాడ దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

శివారు ప్రాంత పొలాలకు నీటి ఎద్దడి రానివ్వం

పంటపొలాలను పరిశీలిస్తున్న రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్‌చంద్రబోస్

ప్రజాశక్తి - కాజులూరు

శివారు ప్రాంత పొలాలకు నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామని రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ అన్నారు. నీటి ఎద్దడి ఎదుర్కొంటున్న రైతుల పొలాలను నీటిపారుదల శాఖ అధికారులతో కలిసి ఆయన సోమవారం పరిశీలించారు. అనంతరం కాజులూరు పంచాయతీ వద్ద నీటి పారుదల అధికారులతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో వరి సాగుకు నీటి ఎద్దడి ఉందని, రైతులు ఇంజన్ల సాయంతో నీటిని తోడుకుంటున్నారని అన్నారు. రాబోయే కాలంలో ఎక్కడా నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. రైతులు ఎటువంటి ఆందోళన చెందవద్దని నీటి ఎద్దడి రాకుండా చర్యలు తీసుకుంటామని ఆయన రైతులకు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్ సర్పంచ్ దండంగి చిన్నరావు, యాళ్ళ గొల్లబాబు, కట్టా అప్పన్న, యాళ్ళ కామేశ్వరరావు, కట్టా రామ్‌శేఖర్, కాద నాగరాజు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక దృష్టి

ప్రజాశక్తి - తాళ్లరేవు



సిసి రోడ్ల నిర్మాణానికి భూమి పూజ చేస్తున్న ఎంపిపి

మండల ప్రజా పరిషత్ నిధులతో గ్రామాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు ఎంపిపి రాయుడు సునీత అన్నారు. మండలంలోని గోవలంక గ్రామంలో రూ.4 లక్షలతో సిసి రోడ్డు నిర్మాణానికి ఆమె శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఎంపిటిసి సభ్యులు మోర్త భీమాబాయి, కో ఆప్షన్ సభ్యులు కూరాటి శ్రీకృష్ణ సూచన మేరకు గ్రామంలో రెండు రోడ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపిపి దంపతులను గ్రామస్తులు, నాయకులు సత్కరించారు. అనంతరం గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోరుకొండ సింహాద్రమ్మ, మండల వైసిపి ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్, కోరుకొండ చంటి, గంజా కాశీ విశ్వనాథ్, పంచాయతీ కార్యదర్శులు వలి బాబా, ప్రసాద్, సిబ్బంది పాల్గొన్నారు.

డివిజన్ స్థాయి స్పందనకు 11 అర్జీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

వినతిపత్రాలనుస్వీకరిస్తున్న కార్యాలయ ఎఒ సుబ్రహ్మణ్యం

స్థానిక ఆర్‌డిఒ కార్యాలయంలో నిర్వహించిన స్పందన కార్యక్రమంలో 11 మంది వివిధ సమస్యలపై అర్జీలను అందించారు. ఈ సందర్భంగా ఎఒ సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రజల నుంచి వచ్చిన అర్జీలకు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిఎల్‌పిఒ బాలామణి, సిడిపిఒ జి.ఉష, ఎడిఎ దైవకుమార్, మేనేజర్ జ్యోతిరాణి, రవిశంకర్, ప్రసాద్ పాల్గొన్నారు

అగ్ని బాధితులకు సాయం

ప్రజాశక్తి - రౌతులపూడి

స్థానిక శివాలయం వీధిలో ఇటీవల అగ్నిప్రమాదంలో సర్వం కోల్పోయిన బాధితులకు లైన్స్ క్లబ్ డిస్ట్రిక్ట్ చైర్మన్ పర్వత జానకిదేవి నిత్యవసర సరుకులు, దుస్తులను సోమవారం అందజేశారు.

సమస్యలకు నాణ్యమైన పరిష్కారం

ప్రజాశక్తి - కాకినాడ

వినతులు స్వీకరిస్తున్న కమిషనర్ వెంకటరావు

ప్రజలు తమ దృష్టికి తీసుకొచ్చిన ప్రతి ఒక్క సమస్యకూ నాణ్యమైన పరిష్కారాన్ని అందిస్తామని నగరపాలక సంస్థ కమిషనర్ జె.వెంకటరావు చెప్పారు. స్థానిక నగర పాలక సంస్థ కార్యాలయంలో సోమవారం డయల్ యువర్ కమిషనర్, స్పందన కార్యక్రమాలు నిర్వహించారు. అదనపు కమిషనర్ సిహెచ్.నాగ నరసింహారావు, వివిధ విభాగాధిపతులతో కలిసి ఆయన ప్రజల నుంచి వచ్చిన వినతులు స్వీకరించారు. పారిశుద్ధ్యం, ఇంజనీరింగ్, టౌన్ ప్లానింగ్ విభాగాలకు సంబంధించి డయల్ యువర్ కమిషనర్‌కు 9, స్పందనకు 4 దరఖాస్తులు అందజేశారు. ఆ సమస్యలను సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలని ఆయన ఆదేశించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆర్థికపరమైన, న్యాయపరమైన అంశాలు మినహా ప్రతి ఒక్క సమస్యనూ సత్వరమే పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. సమస్యలు పరిష్కరించిన తర్వాత ఆ సమాచారాన్ని సంబంధిత ఫిర్యాదుదారులకు కూడా తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఎస్ఇ పి.సత్యకుమారి, డిప్యూటీ కమిషనర్ గుంటూరు శేఖర్, ఎంహెచ్‌ఓ డాక్టర్ పృథ్వీచరణ్, స్మార్ట్ సిటీ ఎస్ఇ.వెంకటరావు, డిసిపి హరిదాస్, ఎసిపి నాగశాస్త్రులు, మేనేజర్ కర్రి సత్యనారాయణ, ఇఇ మాధవి, టిపిఆర్‌ఒ మానే కృష్ణమోహన్, ఎఒ శిరీష్, తదితరులు పాల్గొన్నారు.

పేదల కోసమే అన్న క్యాంటీన్

ఉచిత భోజనాలను వడ్డిస్తున్న టిడిపి నాయకులు

ప్రజాశక్తి - జగ్గంపేట

పేదల కోసమే టిడిపి పాలనలో అన్న క్యాంటీన్‌లను ఏర్పాటు చేయడం జరిగిందని పలువురు టిడిపి నాయకులు అన్నారు. మండల కేంద్రమైన జగ్గంపేటలో ఎన్‌టిఆర్ కాంస్య విగ్రహం వద్ద ప్రతి సోమవారం నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్‌ను గండేపల్లి మండలం నీలాద్రిరావుపేట గ్రామానికి చెందిన గ్రామ టిడిపి అధ్యక్షులు కురుకూరి వీరవెంకటచౌదరి, రమేష్‌ల ఆధ్వర్యంలో అన్న క్యాంటీన్‌ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, కందుల చిట్టిబాబు, జీను మణిబాబు మాట్లాడారు. ఎన్‌టిఆర్ స్ఫూర్తితో చంద్రబాబు అన్నా క్యాంటీన్ పెట్టి పేదలకు 5 రూపాయలకే భోజనం లభించేలా చేశారని తెలిపారు. వైసిపి అధికారంలోకి వచ్చాయ అన్న క్యాంటీన్‌ను మూసి వేసి పేదల నోటికి భోజనాన్ని దూరం చేసిందన్నారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే అన్నా క్యాంటీన్‌లను పునరుద్ధరిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో కొత్త కొండబాబు, కందుల విజయ్, సుంకవిల్లి రాజు, కందుల వినయ్, కందుల జమ్మి, సుంకవిల్లి వీర వెంకట సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ వర్కర్ పోస్టుకు దరఖాస్తుల స్వీకరణ

ప్రజాశక్తి - పెద్దాపురం

పట్టణంలోని శెట్టిపేట - 1లోని అంగన్‌వాడీ వర్కర్ పోస్ట్‌కు దరఖాస్తులను స్వీకరించనున్నట్లు సిడిపిఒ జి.ఉష ఓ ప్రకటనలో తెలిపారు. బిసి(బి) సామాజికవర్గానికి చెందిన వారు ఈ పోస్టుకు అర్హులని, కావున అర్హులైన వారు దరఖాస్తు చేసుకోవచ్చునని తెలిపారు. వార్డు పరిధిలోని 10వ తరగతి ఉత్తీర్ణులై ఉండి 2023 జూలై 1వ తేదీ నాటికి 21 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసు కలిగిన వివాహిత మహిళలు దరఖాస్తు చేసుకోవడానికి అర్హులన్నారు. అభ్యర్థులు తమ దరఖాస్తులను ఈనెల 22వ తేదీలోగా ఐసిడిఎస్ కార్యాలయంలో అందజేసి రసీదు పొందాలన్నారు. ఈ అవకాశాన్ని అర్హులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె సూచించారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
M.V.O.P.No.170/2022

Between:
Maddala Kishore Kumar,
Yedida Kumari
Maddala Kiran Kumar ...Petitioners
And
Gonthina Veera Venkata Ramana and others ...Respondents
R4. Are Raghava Reddy Son of Subba Rama Reddy, Hindu, Aged 50 Yrs, Owner of AP 39 TJ 1599, D.No.35-14-14, Mangalavarapu Peta, Rajamahendravaram.
...4th Respondent

పై నంబరు పిటీషన్‌లో 4వ రెస్పాండెంటు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.19-2-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **S.FATHIMA BATHUL**
13-2-2024 అడ్వకేట్, రాజమండ్రి.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జిల్లా జడ్జి వారి కోర్టు, రాజమహేంద్రవరం
CRL.M.P.No.549/2023

Between:
1.State Bank of India, Stressed Assets Management
2.State Bank of India, SME Branch, Kakinada. ...Petitioners
And
HDFC Bank Ltd and Others ...Respondents
R20. M/s.Hari Priya Traders (Partners: Mr.Manukonda Sathi Reddy and Mrs.Manukonda Padmavathi) Having its Address at D.No.16-11, Main Road, Biccavolu.
R21. M/s.G.R.T.ware House (Partners: Manukonda Padmavathi) and Mr.Manukonda Sathi Reddy) Having its Address at D.No.3-1/3/1, Canal Road, Biccavolu Village & Mandal. ...20 & 21 Respondent

పై నంబరు పిటీషన్‌లో 20, 21 రెస్పాండెంట్లు ద్వారా ఎన్నిసార్లు సమన్లు / నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్య పూర్వకంగా త్రిప్పివేయుచున్నారు. కావున **ది.16-2-2024** సం॥రం తేదీ ఉదయం 10.30 ని॥లకు మీరు స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పైకోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై పిటీషన్‌లో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేనియెడల సదరు పిటీషన్‌ను మీకు పరోక్షముగా శ్రీకోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
రాజమండ్రి **మద్దూరి సాయి భాస్కర్‌శంకర్**
11-2-2024 అడ్వకేట్, రాజమండ్రి.

పాస్ పోర్టు పడిపోయినది

ప్రత్తిపాడు మండల, ప్రత్తిపాడు గ్రామానికి చెందిన పంచదార్ల క్రిష్ణ అనీష్ బాబు సంబంధించిన M5298070number కలిగిన passport రెండురోజుల క్రితం ప్రత్తిపాడు -ధర్మవరం రోడ్డు మార్గం లో పడిపోయింది ఎవరికైనా దొరికినచో 9014715058 అనే నెంబర్ కి ఫోన్ చెయ్యగలరు

పడి పోయినది

పెద్దాపురం మండలం దివిలి గ్రామానికి చెందిన బోనగిరి శ్రీరాములు S/Oనూకరాజు తెలియ జేయునది ఏమనగా నాకు సంబంధించిన పార్మాసిస్ట్ కౌన్సిల్ పాస్ పుస్తకం ది:3-2-2024 న జిరాక్స్ నిమిత్తం తీసుకుని పెద్దాపురం మెయిన్ రోడ్లో వెళుతుండగా పడిపోయినది. దొరికిన వారు ఈ క్రింది అడ్రసుకు అందజేయవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నాను.
ఇట్లు.
బోనగిరి శ్రీరాములు S/O నూకరాజు
దివిలి,పెద్దాపురం మండలం.
సెల్ నెం.9652 267361

దస్తావేజులు పోయినవి

ది 12-02-2024న తిపర్తి శ్రీనివాస్ తండ్రి త్రిమూర్తులు ఐ.పోలవరం మండలం టి.కొత్తపల్లి పంచాయతీ గ్రామ వాసిని. నేను నా దస్తావేజ్ నెం.277/83 గల సర్వే నెంబర్.92 గల దస్తావేజ్ ను జీరాక్స్ తీయు నిమిత్తం, ఇంటి నుండి బైక్ పై ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ సెంటర్‌కు వచ్చి చూసుకొనగా ఒరిజినల్ దస్తావేజ్ పడిపోయినది. వెంటనే నా దస్తావేజ్ కోసం వేతకగా దొరకలేదు. నా దస్తావేజ్ ఎవరికైనా దొరికిన యెడల నాకు అందజేయగలరని కోరి ప్రార్థిస్తున్నాను. అందజేసిన వారికి తగు పారితోషికం ఇవ్వబడును.
ఇట్లు.
తిపర్తి శ్రీనివాస్, తండ్రి త్రిమూర్తులు,
ఐ.పోలవరం మండలం, టి.కొత్తపల్లి గ్రామం,
డా.బి ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా,
సెల్ నెం.8897768603.

మహారాజశ్రీ 13వ అదనపు జిల్లా అండ్ సెషన్స్ జడ్జి, విజయవాడ వారి కోర్టులో
ఐ.ఎ. నెం. 74/2023 ఓ.యస్. నెం. 148/2009
మధ్యలో
పఠాన్ అల్లావుద్దీన్ ఖాన్ మరి యిద్దరు ... పిటీషనర్లు / వాదులు
ఎదిరి
(R.24) వాసిరెడ్డి ఏసుదాస్, S/o వెంకట్రాయుడు, హిందూ, బిజినెస్, డోర్ నెం. 70-4-18, రమణయ్య స్ట్రీట్, కాకినాడ టౌన్ అండ్ మండలం, & DMC East Godavari Dist. ... రెస్పాండెంట్లు

పై నెంబరు వ్యాజ్యములో మిమ్ము ప్రతివాదులుగా చేర్చుటకు గాను వేసిన పై పిటీషన్ నందు శ్రీ కోర్టువారు పంపిన నోటీసులు తీసుకోనందున మీకు నోటీసు హాజరు నిమిత్తం ది. 14-2-2024నకు వాయిదా వేసియున్నారు. సదరు వాయిదాతేది ది.14-2-2024 ఉదయం 10-30 గం.లకు మీరు స్వయంగా గానీ, వకీలు ద్వారా గానీ హాజరై సంజాయిషీ తెలుపుకొన వలెను. లేనిచో శ్రీ కోర్టువారు మీ పరోక్షమున తీర్మానించెదరు.
(ఆదేశానుసారంగా)
ఇట్లు
బూదరాజు శశికిరణ్,
న్యాయవాది,
కొత్తపేట, చీరాల- 523151.
బాపట్లజిల్లా, ఎ.పి.,
సెల్ : 92474 66776.

కాకినాడ సంక్షిప్త వార్తలు

14న విద్యుత్ సరఫరా నిలుపుదల

ప్రజాశక్తి - కాకినాడ

నేషనల్ హైవే రోడ్లను వెడల్పు చేస్తున్న నేపథ్యంలో ఎపి ట్రాన్స్‌కో టవర్లు ప్రక్కకు జరపాల్సి ఉన్నందున గొల్లపాలెం 132 కెవి సబ్ స్టేషన్‌కు 220 కెవి కాకినాడ నుంచి మొత్తం సరఫరాను నిలిపివేయాల్సి ఉందని ట్రాన్స్‌కో ఇఇ జొన్నాదుల రామారావు, కాకినాడ ఆపరేషన్స్ ఇఇ జి.ప్రసాద్ ఓ ప్రకటనలో తెలిపారు. దీనివల్ల గొల్లపాలెం, కాజులూరు ఏరియాలలో 14వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 4 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంత రాయం వచ్చే అవకాశం ఉందన్నారు. అందువల్ల ప్రజలు సహకరించాలని విద్యుత్ అంతరాయానికి తగ్గ ఏర్పాట్లు చేసుకోవాలని తెలిపారు.

నేడు కరప మండల సర్వసభ్య సమావేశం

ప్రజాశక్తి - కరప

కరప మండల పరిషత్ సర్వసభ్య సమావేశం నేడు నిర్వహిస్తున్నట్లు ఎంపిడిఒ కె.అప్పారావు తెలిపారు. మంగళవారం ఉదయం 10 గంటలకు ఎంపిపి పి.శ్రీలక్ష్మి అధ్యక్షతన జరిగే ఈ సమావేశానికి ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖలకు సంబంధించిన అధికారులు పూర్తి సమా చారంతో సకాలంలో హాజరుకావాలని కోరారు.

నేడు విద్యుత్ సరఫరాకు నిలిపివేత

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలంలోని దివిలి విద్యుత్ సబ్ స్టేషన్ నుంచి మరలావ ఫీడర్ ఆర్‌డిఎస్ఎస్‌లో మరమ్మతు పనుల నిమిత్తం మంగళవారం ఉదయం 8 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకూ విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని విద్యుత్ శాఖ ఇఇ ఎవిఎన్ డిఎస్.ప్రభాకర్ ఒక ప్రోకటనలో తెలిపారు.

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PEDDAPURAM
I.P. 03/2024

Between:
GIDIYALA SURIBABU . . . Petitioner
Vs.
1. SUNKARA ARJUNARAO
2. THOTA SUBBARAO . . . Respondents

PUBLICATION FILED BY THE PETITIONERS

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred Inslovency Petition against 1st respondent i.r., "Sunkara Arjunarao, referred insolvency petition against 1st respondent I.e., S/o.Ramulu, aged 60 years, Business, Apparaopeta, D.No.3-185, Apparaopeta, Katravulapalli village, Jaggampeta mandal "to declare him as Insolvent and also to cancel the registered Sale deed dated 17-04-2023 bearing Document No.1786/2023 of S.R.O., Jaggampeta executed by 1 respondent infavour of 2nd respondent Thota Subbarao, S/o.Venkatarao, aged 52years, Business, D.No.3-155/2, Ramalayam street, Katravulapalli, Jaggampeta Mandal'.

The above referred Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. Hence those who are having objections on the above reliefs, have to at 10-30 A.M. on appear before Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE : PEDDAPURAM
I.P.05/2023

Between:
1.BONDA RAMAMURTHY,
2.BONDA KASI VISWESWARARAO . . . Petitioners
Vs.
1. RAYI SATYA DURGA PRASAD,
2. REDDY NOOKARAJU,
3. ALLADA SRI JYOTHI . . . Respondents

PUBLICATION FILED BY THE PETITIONERS

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred insolvency petition against 1st respondent i.e., Rayi Satya Durga Prasad, S/o.Surya Prakasarab, aged 47years, Business, D.No.10-234, Padmanabha Nagar, Jaggampeta, Jaggampeta Mandal, Peddapuram Junior Civil Judge Limits to declare him as Insolvent and also to cancel the registered Sale deed dated 08-06-2023 bearing Document No.2743/2023 of S.R.O., Jaggampeta executed by 1st respondent infavour of 2nd and 3rd respondents "Reddy Nookaraju, S/o.Anjaneyulu, aged 30years, Business, D.No.3-152 Kandregula, Jaggampeta Mandal and Allada Sri Jyothi, W/o.Rambabu, aged 28years, House wife, D.No.9-51, Uppada village, Kothapalli mandal.

The above referred Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. Hence those who are having objections on the above reliefs, have to at 10-30 A.M. on appear before Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455

IN THE COURT OF THE HON'BLE SENIOR CIVIL JUDGE :: PEDDAPURAM
I.P. 04/2024

Between:
SUNKARA RAMBABU ...Petitioner
Vs.
1. VENGALADASU MANGATAYARU,
2. VENGALADASU SURYA VEERAKUMAR,
3. KAVADAM SOUNDARYA. ...Respondents

PUBLICATION FILED BY THE PETITIONER

IT IS to be informed to the Public at Large that the petitioner herein filed the above referred insolvency petition against 1 respondent i.e., "Vengaladasu Mangatayaru, D.No.2-148, Talluru village in W/o.Gangaraju, aged 67years, House wife Gandepalli mandal" to declare her as Insolvent and also to cancel the registered Sale deed dated 07-09-2023(Document No.4126/2023 of S.R.O., Jaggampeta executed by 1st and 2nd respondent. i.e., "Vengaladasu Surya Veera Kumar, S/o.Gangaraju, aged 38years, Business, D.No.2-148, Talluru village in Gandepalli Mandal" Infavour of 3d respondent Kavadam Soundarya, W/o.Markonda Sandeepkumar, aged 30years, House wife, D.No.7- The above referred 792, Sriram Nagar, Jaggampeta village, Jaggampeta mandal." Insolvency Petition stands posted to 22-02-2024 for the appearance of respondents. appear before Hence those who are having objections on the above reliefs, have to Hon'ble SENIOR CIVIL JUDGE'S COURT, PEDDAPURAM at 10-30 A.M. on 22-02-2024 to submit their objections.

DARA SRINIVAS,
Advocate, Jaggampeta.
Mobile No.9848222455